Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 24-3-1978

పదికాలాలపాటు పదిలపరచుకొనేందుకు
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఈ యంత్రంతో కాపీ చేయబడిన
పత్రాలకు
అటెస్టేషన్ అవసరంలేదు.
ఫోను : 649
డి. సి. హరిబాబు
16/269, జొన్నలగడ్డవారి వీధి
నెల్లూరు 1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 12




# విలీనం కాదు- ఇం. కాంగ్రెస్‌లో ప్రవేశమే!

ఏదైనా రాజకీయ నిర్ణయం తీసుకో వలసివచ్చినపుడు తన వర్గీయుల సమావేశమంటూ ఒకప్రవహసనాన్ని నడపడం;

## జిల్లా రాజకీయాలు

సమావేశానికి వచ్చినవారి అభిప్రాయాలు ఏ విధంగా వున్నా, తన స్వాభి ప్రాయానుగుణంగా నిర్ణయంచేసి, పుర జనుల కోరికపై నిర్ణయం తీసుకున్నట్లుం పించడం శ్రీ మేనకూరు గోపాలకృష్ణా రెడ్డి ఆనవాయితీ విద్య.

తాము ఏ పార్టీలో చేరాలి అనే విషయం చర్చించి తీర్మానించుకోడానికని ఎన్నికలముందు మేగోరె ఒక సమావేశం ఏర్పాటు చేశారు; శ్రీ రేబాల దశరథ రామరెడ్డితోసహా ముఖ్యులందరూ హాజరైనారు. వచ్చినవారిలో నూటికి తొంభై తొమ్మిదిమంది ఇందిరా కాంగ్రెస్‌లో చేరాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆఖరకు మేగోరె సోదరుడు శ్రీ బాలకృష్ణా రెడ్డికూడా గట్టిగా అదే కోరాడు. ఆర్. డి. ఆర్., ఎన్నికల్లో గెలవాలంటే ఇందిరాకాంగ్రెస్, మర్యాద కావాలంటే జనతా అని తీర్పుచెప్పాడు. మేగోరెమాత్రం వింటూ బెల్లంకొట్టిన రాయివలె కూర్చున్నాడు. మళ్ళీ సమావేశమై నిర్ణయం తీసు

-కొరవ 6 వ పేజీలో



నెల్లూరు హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్లో 17 తేది ముగ్గురు వికలాంగులకు కృత్రిమ అవయవాలిచ్చినప్పటి చిత్రం. ఎడమవైపు నుండి: కాళ్ళు అమర్చబడిన మస్తానయ్య, వైద్యశాఖ రీజనల్ డైరెక్టరు డాక్టర్ బి.వి.ఎల్. నరసయ్య, కాలు చెయ్యి పొందిన సునీత, ఆర్. ఎల్ రెడ్డి, అర్థొపెడిషియన్ డాక్టర్ కె. రాఘవయ్య, కృత్రిమమైన కాలితో శ్రీనాగయ్య, డి. ఎం. ఓ డాక్టర్ భాస్కరరావు, హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ కె. రాఘవేంద్రరావు, డాక్టర్ పట్టాభిరామరెడ్డి. (వార్త 6 వ పేజీలో)



ఇందిరాకాంగ్రెసు విజయ రథసారథి
చైతన్యస్ఫూర్తి గల్గిన యువనాయకుడు
నెల్లూరు జిల్లాకు గర్వకారకుడు

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి

రాష్ట్ర రెవిన్యూ శాఖామాత్యులుగా నియమింపబడిన
శుభ సందర్భాన వారికివే మా

హృదయపూర్వక శుభాకాంక్షలు

ఇట్లు,
చెన్నూరు విశాల సహకార పరపతి సంఘం
చెన్నూరు - గూడూరు తాలూకా.

చదలవాడ వెంకటేశ్వర్లు
ప్రెసిడెంటు.

పడాల రామయ్య
వైస్ ప్రెసిడెంటు.

—సభ్యులు—
శిరిరెడ్డి దశరథరామిరెడ్డి, దాసరి రమణయ్య, పోకూరు వెంకటసుబ్బయ్య శ్రేష్ఠి,
అమరా దశరథరామయ్య బి. ఎ., బి. ఎల్., పంది గురవయ్య, మన్నె బాలనాగులు.

# రాజాగారి దిగజారుడు- కొండయ్యగారి కతలు!

రాజకీయవాదులు ఎంత వచ్చి అవకాశవాదులైపోయారో, ఎంత ఆత్మాభిమాన రహితులైపోయారో మన జిల్లాలో తాజా నిదర్శనం — వెంకటగిరి చిన్నరాజా శ్రీ గోపాలకృష్ణ యాచేంద్ర!

శ్రీ గోపాలకృష్ణ మొన్న ఎన్నికల్లో అనధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పరాజితులయ్యారు. అంత పెద్ద రాజాగారు రెండవ వాడుగా కూడా రాలేకపోయారు. అంత ఘోరంగా ఓడిపోయారన్నమాట! అట్లా

## జిల్లావార్తలు

ఓడిపోయిన వ్యక్తి, కొంత కాలమైనా ఏ మద్రాసులోనో, ఏ నగరాలలోనో ఏకాంతంగా గడపవలసిన వ్యక్తి తనను నమ్మించటూ ఏ శ్రీనివాసులురెడ్డితో ఓడిపోయాడో, ఆ శ్రీనివాసులురెడ్డికే తన ప్యాలెస్‌లో విందునిచ్చి దాసోహమైనాడంటే, ఇంతకంటే దిగజారుడు వేరొకటుంటుందా అనిపిస్తుంది.

శ్రీనివాసులురెడ్డికి విందు చేయటం తప్పని మా ఉద్దేశ్యం కాదు. వ్యక్తుల దృష్టిలో పెట్టుకొని చేస్తున్న విమర్శ కూడా కాదు. నిన్నగాక మొన్న ఓడిపోయిన వ్యక్తి, ప్రత్యేక పార్టీకి చెందిన వ్యక్తి అంతగానే ఈ పనిచేయటం సిగ్గుచేటని మాత్రమే మా అభిప్రాయం. ఈ విందుతోగాని, ఈ దాసోహంతోగాని పెద్దరాజాకు సంబంధం లేదట; ఆయనకు అసలు సంగతే తెలియదట. కాని "అన్నగారికి" తెలియకుండా తమ్ముడు ఇంత తలవంపు పనిచేస్తాడా అని వెంకటగిరీయులంటారు. ఏమైతేనేమి, మా విలేకరి మాటలలో "రాజాగారు శ్రీనివాసులురెడ్డికి విందు చేయటం వెంకటగిరి ప్రజలలో అసహ్యం కల్గించింది. రాజాగారు అవకాశవాదులని, దేనికైనా పాల్పడుతారనే అభిప్రాయం వ్యక్తం చేయబడుతున్నది".

సమయము సందర్భము లేకుండా రాజాగారు ఈ పని ఎందుకుచేశారు? రేపు జరగబోయే సమితి ఎన్నికలకు శ్రీనివాసులురెడ్డి అండదండలు చేకూర్చుకోడానికై ఉంటుందని కొందరి ఊహ. కాని వెంకటగిరి తాలూకాలో శ్రీనివాసులురెడ్డి వేసుకున్న ఏముంది? మొన్న ఎన్నికలలో మొహరులో బండి నారాయణరెడ్డి తప్ప శ్రీనివాసులరెడ్డిగా అంటవచ్చిన రైతులేరు. అటువంటప్పుడు శ్రీనివాసులురెడ్డి పొత్తు యాచేంద్రగారికి ఏమి ఉపయోగపడుతుంది? వెంకటగిరి పూర్‌హౌస్ వ్యవహారం ఒకటుంది. రాజాగారి ఐశ్వర్యం ఇలాగా ప్రాణాలందులోనే వుందంటారు. దాన్ని గూర్చి శ్రీనివాసులురెడ్డి శాసనసభలో ప్రశ్నలు గుప్పించినట్లు జ్ఞాపకం. వెంకటస్వామిరెడ్డి దానిగుట్టు బట్టబయలు చేయాలనే ప్రయత్నంలో వున్నారట. ఆ విషయంలో శ్రీనివాసులురెడ్డి సహృద్భావం సంపాదించుకోవటం అవసరమనే భావంతో విందుకు ఆహ్వానించి వుంటారని మరికొందరి ఊహ. ముఖ్యమంత్రి చెన్నారెడ్డి నల్లపరెడ్డివాళ్ళను ముఖ్యమనే అభిప్రాయం వుండిగాబట్టి, తమకు అధికారంలోవున్న వాని ఆదరం సదా అవసరం గాబట్టి, యాచేంద్రగారు శ్రీనివాసులురెడ్డిగారికి మర్యాదచేసివుంటారని ఇంకొందరి అభిప్రాయం. రాజాగారు కాంగ్రెస్(ఐ)లో చేరిపోవడానికి ఇది ప్రస్తావనని కొందరి ఊహ. ఈ విధంగా యాచేంద్రగారి విందు పరిపరివిధాల ఊహాగానాలకు దారితీసింది.

రాజకీయంగా సజీవంగా వుండాలని కోరుకోవడం, పదవులు ఆశించటం సహజం. కాని ఆత్మాభిమానాన్ని, వ్యక్తిత్వాన్ని చంపుకొనిమాత్రం కాదుగదా?

* * *

ఎన్నికలలో ఓటమి చిదారానికి లోను గాకుండా, క్రుంగిపోకుండా, నిండుగా దండిగా మామూలుగా వుత్సాహంగా మామూలుగావున్న వారెవరైనా వున్నారంటే వి.సి. కొండయ్య, ఆనం భక్తవత్సలరెడ్డిగార్లను చెప్పితీరాలి. వాళ్ళమీద ఓటమి ప్రభావం రవ్వంతకూడా లేదు.

వి. సి. కొండయ్యగారు అప్పుడే వేదికలెక్కి ఉపన్యాసాలు దంచుతున్నారు. వరుసగా మూడుసార్లు ఓడిపోయినా ప్రజలు

—కొరకు 10 వ పేజీలో



రాజ్యసభకు ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిగా నియమితులైన గూడూరియుడు షేక్ గౌస్‌మొహిద్దీన్

# మునిసిపాలిటీ ఆదాయం 2 కోట్లు!

మునిసిపల్ స్పెషలాఫీసరు శ్రీ డి. ఆర్. గోపాల్ పట్నాయక్ 1978-79 మునిసిపల్ బడ్జెటును రూపొందించి, ప్రతికలవారికి వివరాలందించి హెచ్చుతక్కువ లకనెలఅయింది. ఈ ఎన్నికల కోలాహలంలోపడి, ఆ రచ్చలో ఆ గలభాలో

## సింహపురి సమస్యలు

బడ్జెటునుగూర్చి విపులంగా చర్చించుకునే అవకాశమే లేకపోయింది.

మొత్తమ్మీద బడ్జెటు భారీగానేవుంది. మొంతా చెల్లాను మునిసిపాలిటీ చరిత్రలో ఎప్పుడూ లేదేమో-ఈ సంవత్సరం మునిసిపాలిటీ ఆదాయం రెండుకోట్లురూపాయలు మించింది. సంవత్సరారంభంలో ఉన్న నిల్వ ధనం-రు 67, 76, 588; ఈ సంవత్సరంలో రాబోయే ఆదాయం-రు 1,33,64,231 లు. మొత్తం ఆదాయం 2 కోట్లా లక్ష 40 వేలా 819 రూపాయలు గాయుండని అంచనావెయ్యబడింది.

అందులో ఈ సంవత్సరం జరగబోయే మొత్తంఖర్చు- కోటి 65 లక్షలా 80 వేలా 835లకు; పోగా నిల్వవుండబోయే మొత్తం రు 35, 59, 984 లని అంచనావేశారు.

ఖర్చులో సిబ్బంది జీతభత్యాల క్రింద 4 శాతం, పరిపాలనా నిర్వహణాది ఖర్చులకు 26 శాతం వెచ్చింపబడుతుంది. అంటే ఆదాయంలో 60 శాతం ఈ రెండు పద్దుల క్రిందనే ఖర్చవుతుందన్నమాట. మిగిలిన 40 శాతం—88 లక్షలా 50వేలలో 53 లక్షలు ప్రజాసౌకర్యాలకు, అభివృద్ధి కార్యాలకు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ఆ నలభైశాతం ఖర్చు వివరాలివి: భవన నిర్మాణం, మరమ్మతు వగైరాలమీద 7 లక్షలా 75 వేలా 600 రూపాయలు వెచ్చింపబడుతుంది. రోడ్లు వెయ్యడానికైతేనేమి, రిపేర్లు గిపేర్లు చేయించడానికైతేనేమి రు 32, 70, 800 లు కేటాయించారు. పబ్లిక్ పాయిఖానాలు, మరుగుదొడ్లు వగైరాలు కట్టించడానికి, ఉన్నవాటికి మరమ్మత్తు చేయించడానికి లక్ష 16 వేలు; పార్కులు అభివృద్ధిపరచడానికి 2 లక్షలు; పట్టి దరుకోటలక్ష; వీధుదీపాల సౌకర్యం కల్పించడానికిఒకటిన్నరలక్ష; మురుగునీరు, మంచి నీటిసరఫరా అభివృద్ధి పథకం క్రింద లక్షా 65 వేలు; మంచినీటి కొరత తీర్చడానికి పెన్నానదిలో ఇన్‌ఫిల్ట్రేషన్ గ్యాలరీ నిర్మించడానికి 13 లక్షలు; మురికివాడలను బాగుపర్చడానికి గ్రాంటు 4 లక్షలా 50 వేలు; మురుగునీటి సరఫరా పథకం క్రింద పబ్లిక్ హెల్తు ఇంజనీరు డిపార్టుమెంటుకు చెల్లించాల్సింది 5 లక్షలు; రేట్

—కొరకు 8 వ పేజీలో



# భక్త్యంజలి

## మా పరి చిల్లీస్ ట్రేడింగు కంపెని

మేనేజింగ్ పార్టనరు

మాకు అత్యంత ఆప్తుడు, మా శ్రేయోభిలాషి, మా సంస్థ పురోభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతుండిన

## శ్రీ తాతా చినసుబ్రహ్మణ్యం

అకాల మరణానికి దుఃఖిస్తూ వారికి మా భక్త్యంజలి ఘటిస్తున్నాము.

చదలవాడ రాఘయ్య, ఆర్జ్ల సుబ్బయ్య, మధుర నవనాదసిద్దయ్య - భాగస్తులు

మరియు కంపెనీ సిబ్బంది.

గూడూరు

# సభలు * * *

## గూడూరు సబ్‌కోర్టు ప్రారంభం

గూడూరు సబ్‌కోర్టు 22 తేది ప్రారంభమైంది. ఆం. ప్ర. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అవుల సాంబశివరావు ప్రారంభించారు.

పదేళ్ళపట్టి ఈ కోర్టు నెలకొల్పడానికి 1968 లో జిల్లాజడ్జి ప్రతిపాదనలు పంపారట. అప్పట్నుంచి ఇదుగో అదుగో అంటూనే వచ్చారు. ఇన్నాళ్ళకైనా గూడూరు, రాపూరు, సూళ్ళూరుపేట తాలూకాల ప్రజలు, లాయర్ల కోరిక నెరవేరినందుకు సంతోషించారు.

ప్రారంభోత్సవసభను జిల్లా జడ్జి శ్రీ ఎ. వి. రంగారెడ్డి స్వాగతిస్తూ, ఈ సబ్‌కోర్టుకు ఒక్క సంవత్సరం వరకే మంజూరు చేశారని; దీన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయడం అవసరమని అన్నారు. గూడూరు బార్ అధ్యక్షుడు శ్రీ వై. రామారావు అధ్యక్షించారు. జస్టిస్ సాంబశివరావుగారు న్యాయస్థానాలనుగూర్చి ఆలోచనా ప్రేరకంగా ప్రసంగించారు. [illegible] న్యాయస్థానాలుకూడా ప్రజా సంస్థలని; న్యాయస్థానానికి చెందిన ప్రతి వ్యక్తి ప్రజాసేవాభావంతో వ్యవహరించే వ్యక్తిగా పనిచేయాలని; [illegible] పేద సామాన్యుల, వ్యధిత వ్యక్తులకు న్యాయం [illegible]; న్యాయస్థానాలకు న్యాయమూర్తులు ధర్మకర్తలు [illegible] అన్నారు.

[illegible] లాయరు శ్రీ వి. వి. [illegible] స్వామి [illegible] వందన సమర్పణ చేశారు.

కొత్తకోర్టుకు సబ్‌జడ్జిగా శ్రీ కె. రామచంద్రారెడ్డి నియమింపబడ్డారు.

## కృత్రిమ అవయవాలు

కర్మకాలి, శరీరంలోని ఏ అవయవం [illegible] తీసేసుకోవలసి వస్తే, కాలో చెయ్యో తీసేసినా కాని తర్వాత్తర్వాతైన ఆరోగ్యానికి సరైన చికిత్స చేయగలిగే మహాభాగ్యమట! కాని మన హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ మాత్రం అందుకు భిన్నమని- కనీసం ఆ ఒక్క విషయంలోనైనా - రుజువు చేసుకొన్నది. చికిత్స చేయడమేగాక, వికలాంగులకు గౌరవప్రదమైన సాయపడాలికో, వారికి కృత్రిమ అవయవాలుకూడా అమర్చి, మళ్లీ మామూలు మనుషులుగా సమాజంలోకి పంపడం ఇంతకాలం మన పెద్దాస్పత్రిలో మాత్రమే జరుగుతుందనుకొంటాము. ఎముకల స్పెషలిస్టు అయిన ఆ ఆర్థోపెడీషియన్-డాక్టర్ కె. రావయ్య సేవా నిరతికి నిదర్శనం. సంవత్సరం క్రితం కాళ్లు ఈ కృత్రిమ అవయవాలకోసం అప్పటి జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు చేత కొంత డబ్బు మంజూరు చేయించారు. మళ్ళీ కలెక్టరు మునివెంకటప్ప దాదాపు 10 వేలు ఇచ్చారు. ఆ డబ్బుతో పోయిన జూలైలో ముగ్గురు వికలాంగులకు కృత్రిమ అవయవాలు అమర్చారు. మొన్న 17 తేది మరొక ముగ్గురికి అమర్చారు. ఇంకొక ఆరుగురికి అవయవాలు తయారవుతున్నాయి.

17 తేది హాస్పిటల్లోనే జరిగిన చిన్న సభలో ఈ కృత్రిమ అవయవ ప్రదానం జరిగింది. సభకు వైద్యశాల రీజనల్ డైరెక్టరు డాక్టర్ బి. ఎల్. నరసయ్య అధ్యక్షించారు. హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టరు కె. రామచంద్రరావు స్వాగతించారు. డాక్టరు రావయ్య [illegible] వ్యక్తులకు వికలాంగులకు చేస్తున్న ఈ సహాయం వివరించారు; ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవచ్చునన్నారు.

కులాంతరవివాహం చేసుకొని, ఎదిర్చి నిలవలేక ఆత్మహత్యకు పాల్పడ్డ [illegible] దంపతులు గాథ జ. రై. లో చాలా రోజుల క్రితం వచ్చింది. వాళ్ళిద్దరూ బ్రతికి బయటపడ్డా వికలాంగులయ్యారు. వారిలో సునీత (20) కు ఒక కాలు, చెయ్యి అమర్చారు. రైలుక్రింద రెండు కాళ్ళు విరగ్గొట్టుకున్న నవాబుపేటకు చెందిన మస్తానయ్యకు, ట్రాక్టరుక్రింద కాలు పోగొట్టుకున్న పిడతాపోలూరు వాసి నాగయ్యకు కృత్రిమ అవయవాలిచ్చారు.

ఆర్. ఎల్. రెడ్డిగారు మాట్లాడుతూ నెల్లూరునుంచి మద్రాసు కేన్సర్ హాస్పిటల్‌కు వెళ్ళేవారి సంఖ్య పెరిగిపోతూందని; అందుకోసం ఎ. బి. ఎం. హాస్పిటల్‌కు చెందిన ఇద్దరు నర్సులను కాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు పంపి రోగనిర్ధారణలో శిక్షణ ఇప్పించారని; త్వరలో ఎ. బి. ఎం. హాస్పిటల్లో కాన్సర్ రోగనిర్ధారణ కేంద్రం నెలకొల్పబోతారని చెప్పారు. కేన్సర్ వ్యాధిని నర్సులు డయాగ్నైజ్ చెయ్యడమా?

రీజనల్ డైరెక్టరు శ్రీ నరసయ్య మాట్లాడుతూ మెటర్నిటీ హాస్పిటల్లో ఆర్. ఎల్. రెడ్డిగారు [illegible] అర్ధాంతరంగా నిలిపేసిన [illegible] పూర్తి చేయించాల్సిందిగా కోరారు. కానీ అది అంత సులువుగా పరిష్కారమయ్యేదిగా లేదు. ఆర్. ఎం. ఓ డాక్టర్ రాజన్ వందనాలు చెల్లించారు.




కవి ఇంజనీరు ఉండేల మాలకొండారెడ్డి కుమార్తెలిద్దరికి వరంగల్లులో వివాహాలు జరిగాయి.
ఎడమవైపు: సి. దయాకర్, జయశ్రీ
కుడివైపు: డాక్టర్ ద్వారకనాథ్, రాజశ్రీ

## మరచిపోయిన సన్మానం

16 తేది తిక్కన సాహిత్య సదస్సు ఆధ్వర్యాన టౌన్‌హాలు రీడింగ్ రూంలో జరిగిన తిక్కవరపు రామిరెడ్డి జయంతి సభలో ఇద్దరు కవిపండితులు సన్మానాలు అందుకొన్నట్టు గతవారం వ్రాశాము. అందులో చివర్న జరిగిన మరొక సన్మానం మరచిపోయాము. సాహిత్య సన్మానసభా కార్యక్రమ నిర్వహణ దక్షుడు శ్రీ గోనుకొండ వెంకటసుబ్బయ్యను శ్రీ చతుర్వేదుల సత్యగోపాలకృష్ణమూర్తి దువ్వాలువాతో, నూటపదహార్లతో సన్మానించారు. ముందుగా అనుకోకుండా హఠాత్తుగా జరిగిన సన్మానమిది. *

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| బియ్యం | తూము | రు. 68-00 |
| వడ్లు పెసలు | ,, | రు. 132-00 |
| మినుములు | ,, | రు. 152-00 |
| మిరపకాయలు (పాతవి) మణుగు | | 50-00 |
| ,, (కొత్తవి) | | 70-00 |
| వేరుశనగకాయ పుట్టి | | రు. 1000-00 |




# శ్రద్ధాంజలి

ప్రముఖ మైకా వ్యాపారస్తుడు - సహృదయ చక్రవర్తి
దయార్ద్ర హృదయుడు - పేదలపాలిటి పెన్నిధి

## శ్రీ తాతా చినసుబ్రహ్మణ్యంగారి

అకాలమరణానికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, ఆ నిరాడంబరుడికి
వదాన్యశేఖరుడికి

కర్పూర నీరాజనం

సమర్పిస్తున్నాము. ఆయన ఆత్మకు శాంతికల్గుగాక!

ఇట్లు

చెన్నూరు విశాల సహకార పరపతి సంఘం, చెన్నూరు, గూడూరు తాలూకా

చదలవాడ వెంకటేశ్వర్లు - ప్రెసిడెంటు    పడాల రామయ్య - వైస్ ప్రెసిడెంటు

— సభ్యులు —

శికిరెడ్డి దశరథరామిరెడ్డి, దాసరి రమణయ్య, పోకూరు వెంకటసుబ్బయ్యశ్రేష్టి, అమరా దశరథరామయ్య B. A., B. L.

పంది గురవయ్య, మన్నె బాలనాగులు.



మంచితనానికి మారుపేరు
దాతృత్వానికి మరోపేరు
మూర్తీభవించిన కరుణామయుడు
రూపందాల్చిన దయాసాగరుడు

# తాతా చినసుబ్రహ్మణ్యంగారికి

ఇదే మా

# శ్రద్ధాంజలి

రావు ఇన్సులేటింగ్ కంపెని (ప్రైవేట్) లిమిటెడ్
మరియు
జి. వి. యస్. మైనింగ్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్
గోగినేనిపురం
గూడూరు

---

## HOMAGE TO



our Friend, Guide & Philosopher

# Tata China Subrahmanyam

**Renowned Industrialist and Philonthropist**
CHENNUR · GUDUR · TQ· NELLORE DT.

*"....In action faithful, and in honour clear,;*
*who broke no promise. and who lost no friend...."*

Soundless our sobs: Boundless our Sorrows
May his soul Rest in Peace.

**SREELALL KHATUWALA** (Siri Babu)

LAKSHMI MICA INDUSTRIES

P. O. JHUMRI-TELAIYA. BIHAR. INDIA.
BRANCH: GUDUR.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A.P.)